Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

9440662699

# రాజధాని వార్తలు
RAJADHANI VARTALU

ఏపీ రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అది సరైన పద్ధతి కానే కాదు
- పి. హుస్సేన్ ఖాన్, యమ్.యస్.సి, ఎడిటర్, రాజధాని వార్తలు


rajadhanivartalu.com
9440662699

అమరావతి, సంపుట(Vol) : 6 సంచిక (Issue): 07. పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) ఆదివారం, 30-06-2024

9440662699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

# పోలవరం విధ్వంసంతో జగన్ రాష్ట్రానికి ద్రోహం చేశాడు

- జగన్ అసమర్థత, అహంకారం, దుస్సాహసం వల్ల ప్రాజెక్టు మనుగడే ప్రమాదంలో పడింది
- జగన్ మూర పు నిర్ణయాల వల్లనే డయాఫ్రం వాల్ దెబ్బతింది
- ఏజెన్సీలను మార్చొద్దని పీపీఏ చేసిన హెచ్చరికలను సైతం పెడచెవిన పెట్టారు
- ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం ఇచ్చిన నిధులను సైతం దారిమళ్లించారు
- వాస్తవాలు దాచి పెట్టి పోలవరం పూర్తి చేస్తాం అంటూ తప్పుడు ప్రకటనలు చేశారు
- టీడీపీ హయాంలో 72 శాతం పనులు పూర్తైతే...వైసీపీ ప్రభుత్వం చేసింది కేవలం 3.84 శాతం మాత్రమే
- పోలవరం ప్రాజెక్టు ఎత్తు 41.15 మీటర్లే అంటూ కొత్త ప్రతిపాదనలు తెచ్చారు.
- పోలవరం ప్రాజెక్టు దుస్థితిని చూస్తే బాధ, ఆవేదన కలుగుతోంది.
- ప్రజలకు వాస్తవాలు తెలిపేందుకు శ్వేతపత్రం విడుదల
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- పోలవరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వైసీపీ ప్రభుత్వ విధ్వంసాన్ని వివరించిన సీఎం చంద్రబాబు
- సచివాలయంలో మొదటి బ్లాక్ లో మీడియా సమావేశం నిర్వహించి ప్రాజెక్టు దుస్థితిపై శ్వేతపత్రం విడుదల




**రాజధాని వార్తలు, అమరావతి:** పోలవరం విధ్వంసంతో జగన్ రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. జగన్ మూర త్వం వల్లే డయాఫ్రం వాల్ దెబ్బతిందని...డయాఫ్రం వాల్ దెబ్బతిన్న విషయం జగన్ కు కూడా రెండేళ్ల తర్వాత తెలిసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం నిర్వాకంతో పోలవరం ప్రాజెక్టు భౌగోళిక పరిస్థితులు కూడా పూర్తిగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు దుస్థితిపై వెలగపూడి సచివాలయంలోని మొదటి బ్లాక్ లో శ్వేతపత్రం విడుదల చేశారు. దానిపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...."సీఎంగా ప్రమాణస్వీకారం చేశాక పలు నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. వైసీపీ 5 ఏళ్ల విధ్వంసంతో రాష్ట్రం ఎలా నష్టపోయిందో కూలంకుశంగా ప్రజల్లో చర్చజరగాలి. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ప్రజలు గుర్తించారు. ఫోర్త్ ఎస్టేట్ కూడా గత ప్రభుత్వానికి భయపడింది. కోర్టులను కూడా బ్లాక్ మెయిల్ చేసి జడ్జిలపై వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. రాష్ట్ర పునర్నిర్మాణం జరగడానికి మేమంతా కష్టపడి పని చేస్తాం. ప్రజలు గెలవాలి..రాష్ట్రం నిలవాలి అని ఎన్నికల ముందు ప్రచారం చేశాం. ప్రజలు గెలిచి...చారిత్రాత్మక తీర్పు ఇచ్చారు. ఇక రాష్ట్రాన్ని నిలబెట్టడంలో అందరూ భాగమైతే దానికి మేము బాధ్యత తీసుకుంటాం. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో దెబ్బతిన్న వాటిలో 7 ప్రధాన అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పెట్టే ముందు మన సమస్యలు కూడా కేంద్రం ముందు ఉంచాలి. అందుకే 25 రోజుల్లోనే 7 అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేసి తర్వాత రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెడతాం. ఇరిగేషన్ సంబంధించి ఒక వెబ్ సైట్ ప్రారంభించి అందులో అన్ని అంశాలను ఉంచుతాం. చెప్పిన తప్పులనే వందసార్లు చెప్పి ప్రజల్ని నమ్మించాలని చూస్తున్నారు...దానికి వాస్తవాలతో చెక్ పెడతాం. అవాస్తవాలన్నింటికీ ప్రజలే బుద్ధి చెప్పేలా వాస్తవాలు ప్రజల ముందు ఉంచుతాం. రాష్ట్రానికి సాగునీటి ప్రాజెక్టుల అవసరం ఎంతో ఉంది. ఆ ఉద్దేశ్యంతోనే టీడీపీ హయాంలో రూ.67 వేల కోట్లు ఇరిగేషన్ పై ఖర్చు చేశాం. కనీసం గత ప్రభుత్వం వాటి నిర్వహణకు కూడా నిధులు ఇవ్వలేదు." అని సీఎం చంద్రబాబు అన్నారు.

## పోలవరానికి శాపంగా మారిన జగన్

"రాష్ట్రానికి రెండు ప్రధానమైన ప్రాజెక్టుల్లో ఒకటి పోలవరం...రెండు అమరావతి. ఆ రెండూ రాష్ట్రానికి రెండు కళ్లులాంటివి. అవి పూర్తి చేసుకుంటే రాష్ట్రానికి ఉన్న నష్టాన్ని పూడ్చుకోవచ్చు. జగన్ పోలవరానికి ఒక శాపంగా మారారు. జగన్ చేసిన నేరం క్షమించరానిది. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా జగన్ ను అందరూ నిలదీయాలి. రాష్ట్రాన్ని నాశనం చేసే హక్కు ఎవరికీ లేదు. దక్షణ భారతదేశంలో అత్యధిక నీళ్లు ఉండే ఏకైక నది గోదావరి. యేటా 3 వేల టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్తోంది. వీటిని వినియోగించుకుంటే రాష్ట్రంలో కరవు అనేది ఉండదు. పోలవరంలో ముంపునకు గురయ్యే 7 మండలాలు నాడు తెలంగాణలో ఉన్నాయి...అవి ఏపీలో కలిపితేనే ప్రమాణస్వీకారం చేస్తానని చెప్పడంతో మొదటి కేబినెట్ సమావేశంలోనే ఏపీలో కలుపుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఉత్తరాంధ్ర, రాయలసీమకు తాగు, సాగు నీరు అందించే బహుళార్థక సాధక ప్రాజెక్టు. 2014లో విభజన వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టం కంటే 2019 నుండి 2024 మధ్య జరిగిన నష్టమే ఎక్కువ. పోలవరం ద్వారా 7.2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించవచ్చు... 23.50 లక్షల ఎకరాలు స్థిరీకరించవచ్చు. పరిశ్రమలకు సమృద్ధిగా నీరందించవచ్చు. టీడీపీ హయాంలో ఒకే రోజున 32,315 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు పూర్తి చేసి గిన్నిస్ రికార్డ్ సృష్టించాం. నేను 31 సార్లు క్షేత్రస్థాయిలో పోలవరంలో పర్యటించాను. ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే వ్యవసాయానికి ఊతం వస్తుందనే శ్రద్ధ పెట్టాను. ప్రాజెక్టుకు ఉన్న అడ్డంకులన్నీ క్లియర్ చేశాను. పోలవరం ప్రాజెక్టుకు టీడీపీ హయాంలో రూ.11, 762.47 కోట్లు ఖర్చు చేస్తే...వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.4,167 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. జగన్ చేతకానితనం, అహంభావం వల్లే ప్రాజెక్టు దెబ్బతింది. సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన రోజే ప్రాజెక్టు పనులు నిలిపేశారు. ప్రాజెక్టు పరిస్థితి ఏంటో చూడకుండా పనులు నిలిపేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండానే పని చేసే ఏజన్సీలను తొలగించారు. 2019 జూన్ నుండి నవంబర్ వరకు ప్రాజెక్టుకు ఏజన్సీ లేదు. వరదలతో డయాఫ్రం వాల్ దెబ్బతిందని హైదరాబాద్ ఐఐటీ నిపుణులు స్పష్టం చేశారు. డయాఫ్రం వాల్ దెబ్బతిందని రెండేళ్ల తర్వాత కనుక్కున్నారు. టీడీపీ హయాంలో ఉన్న కాంట్రాక్టరు పనితీరు సంతృప్తికరంగానే ఉంది..మార్చాల్సిన పనిలేదని పీపీఏ తమ మినిట్స్ లో పేర్కొంది. 2009లో కాంట్రాక్టరును మార్చడం వల్ల హెడ్ వర్క్స్ పనులు నిలిచిపోయాయి...కాంట్రాక్టర్ ను మార్చితే జాప్యం జరుగుతుందని పీపీఏ హెచ్చరించింది. కొత్తకాంట్రాక్టరను మార్చడం వల్ల పనుల్లో జాప్యం జరుగిందని పీపీఏ తెలిపింది. ఒకే పనిని రెండు ఏజన్సీలు చేస్తే నాణ్యత దెబ్బతింటుదని చెప్పినా వినలేదు. కాంట్రాక్టర్ ను మార్చడం, ముందు చూపు లేకపోవడంతో పనులు తీవ్ర జాప్యం అవుతాయని కేంద్ర ఇరిగేషన్ సెక్రటరీకి పీపీఏ లేఖ కూడా రాసింది. మేము అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోలేదు..కానీ జగన్ ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకున్నారు. తనకు అన్నీ తెలుసు అన్నట్లుగా వ్యవహరించారు." అని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జగన్ నిర్వాకంతోనే డయాఫ్రం వాల్, కాఫర్ డ్యాం డ్యామేజీ

"పోలవరం ప్రాజెక్టులో జరిగిన తప్పిదాలను ఎత్తిచూపేందుకు నీతి ఆయోగ్ నియమించిన నిపుణుల కమిటీ కూడా ప్రభుత్వ అసమర్థ ప్రణాళికతోనే డయాఫ్రం వాల్ దెబ్బతిందని నివేదిక ఇచ్చింది. డయాఫ్రం వాల్, ఎగువ కాఫర్ డ్యాం, దిగువ కాఫర్ డ్యాంలు దెబ్బతిన్నాయి. 2018లో రూ.436 కోట్లతో డయాఫ్రం వాల్ పూర్తి చేశాం...కానీ గత ప్రభుత్వ నిర్వాకంతో డ్యామేజ్ అయిన పనులకే ఇప్పుడు రూ.447 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు చెప్పిన దాన్ని బట్టి చూస్తే తెలుస్తోంది. కొత్త డయాఫ్రం వాల్ కట్టాలంటే రూ.990 కోట్లు ఖర్చు అవుతుంది..దానికి కూడా మూడు నాలుగు సీజన్లు పడుతుందని అధికారులు అంటున్నారు. జగన్ మూర త్వంతో చేసిన పనికి ప్రజలు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. జగన్ విధ్వంసంతో ప్రాజెక్టు భౌగోళిక పరిస్థితులే మారిపోయాయి. ఎగువ కాఫర్ డ్యాం నుండి వచ్చిన వరద ఉధృతికి గ్యాప్ %-% 1 వద్ద 150 మీటర్ల గట్టు కొట్టుకుపోయింది. జగన్ నిర్లక్ష్యం, విధ్వంసంతో ప్రాజెక్టుకు సహజ సిద్ధంగా లభించేవి కూడా ప్రమాదంగా మారి ప్రాజెక్టు స్థితినే మార్చేశాయి. గైడ్ బండ్ కుంగిపోయింది. నేరుగా నీళ్లు వస్తే ప్రజర్ తగ్గుతుందని గైడ్ బండ్ ను రూ.80 కోట్లతో నిర్మించాం. డయాఫ్రం వాల్, ఎగువ-దిగువ కాపర్ డ్యాం, గైడ్ బండ్ ఈ మూడు డ్యామేజీలు జగన్ నిర్వాకం వల్లే జరిగినవే...వాటి వల్ల ప్రాజెక్టు పనులు, పవర్ హౌస్ ఆలస్యం అవుతున్నాయి. " అని సీఎం చంద్రబాబు వివరించారు.

## ప్రాజెక్టుకు కేంద్రం నిధులు సైతం దారి మళ్లింపు

"టీడీపీ ఐదేళ్లలో 72 శాతం పనులు పూర్తి చేస్తే...వైసీపీ 3.84 శాతం మాత్రమే పూర్తి చేసింది. దానికి తోడు నిధుల కొరత కూడా తీసుకొచ్చారు. టీడీపీ హయాంలో రాష్ట్ర నిధులు ఖర్చు చేసి రీయింబర్స్ చేయించాం...వైసీపీ ప్రభుత్వం కేంద్రం ఇచ్చిన నిధులు కూడా ప్రాజెక్టు కోసం ఖర్చు చేయకుండా రూ.3,385 కోట్లు దారిమళ్లించింది. టీడీపీ హయాంలో వచ్చిన గిన్నిస్ రికార్డుకు కేంద్రం కూడా ప్రశంసలు కురిపిస్తే..వైసీపీ హయాంలో నిపుణులు, పీపీఏ చివాట్లు పెట్టే పరిస్థితికి తీసుకొచ్చారు. 45.72 మీటర్ల ఎత్తుతో ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపడితే...వైసీపీ ప్రభుత్వం 41.15 మీటర్లకు కుదించింది. రూ.55,548 కోట్లకు కేంద్రంతో ఆమోదం తెలిపేలా మేము కృషి చేస్తే...గత ప్రభుత్వం అసలు నిధులు కూడా అడగలేదు. నిర్వాసితులకు జగన్ ఎన్నో హామీలు ఇచ్చి మోసం చేశాడు. పరిహారం ఎకరాకు రూ.19 లక్షలు ఇస్తానన్నారు. పరిహారం అందిన వారికి కూడా రూ.5 లక్షలు అదనంగా ఇస్తానన్నారు. పరిహారం ఇవ్వకపోవడమే కాకుండా నిర్వాసితుల జాబితాలు మార్చి పరిహారం కాజేశారు. సకల వసతులతో కాలనీలు నిర్మిస్తానని చెప్పి ఒక్క ఇల్లు కూడా కట్టలేదు. అధికారం, ఓట్ల కోసం ఎన్ని అబద్ధాలు చెప్పాలో అన్నీ చెప్పాడు. పునరావాసానికి రూ.4,114 కోట్లు టీడీపీ ప్రభుత్వం ఖర్చు చేసి మోడల్ కాలనీలు నిర్మిస్తే...వైసీపీ ప్రభుత్వం రూ.1687 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది.

## ప్రాజెక్టు పూర్తిపై పూటకో మాట

"పోలవరం ప్రాజెక్టు పూర్తిపై పూటకో మాట మాట్లాడారు. మొదటి సారి 2021 ఏప్రిల్ నాటికి, రెండో సారి 2021 డిసెంబర్ నాటికి, మూడో సారి 2022 ఏప్రిల్ నాటికి, నాలుగో సారి 2021 డిశంబర్ నాటికి..ఇక ఐదో సారి ఎప్పటికి పూర్తి అవుతుందో చెప్పలేం అని చేతులెత్తేశారు. వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పిదాలకు ఇప్పుడు కేంద్రం అంతర్జాతీయ నిపుణులను ఆహ్వానించి ప్రాజెక్టు దుస్థితిపై అధ్యయనం చేయాల్సి వస్తోంది. హైడల్ ప్రాజెక్టు 2020 నాటికి పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ పూర్తికానందున ప్రభుత్వానికి రూ.3 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లింది. జగన్ నిర్లక్ష్యంతో డ్యామేజ్, రిపేరు పనులకు రూ.4,900 కోట్లు ఖర్చు అవుతుంది. ఇప్పటికే ప్రాజెక్టుపై 38 శాతం మేర ఖర్చులు పెరిగాయి. టీడీపీ హయాంలో పోలవరం పనుల్లో అవినీతి జరగలేదని కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ పార్లమెంట్ లోనే సమాధానం ఇచ్చింది. మా ప్రభుత్వంలో అవినీతి జరిగిందని నిరూపించడానికి అనేక ప్రయత్నాలు చేశారు. పిచ్చి కుక్క ముద్ర వేసి కుక్కను చంపినట్లు...మంచి ప్రాజెక్టుపై అవినీతి నెపం వేసి విధ్వంసం చేశారు." అని సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

## జగన్ దుస్సాహసమే ప్రాజెక్టు నాశనానికి కారణం

"ఐదేళ్లు మేం పడ్డ కష్టమంతా బూడిదలో పోసిన పన్నీరైంది. ప్రజలకు వాస్తవాలన్నీ తెలియకుండా దాచి పెట్టారు. కాఫర్ డ్యాం, డయాఫ్రం వాల్, గైడ్ బండ్ తో పాటు అన్ని చోట్లా సమస్యలు సృష్టించారు. ప్రజలంతా అర్థం చేసుకోవాలి...ప్రాజెక్టు సర్వనాశనానికి జగన్ దుస్సాహసమే కారణం. అర్హత లేని వాళ్లకు అధికారం ఇస్తే ఇలానే జరుగుతుంది. కొందరు ఆంబోతుల మాదిరిగా వచ్చి మమ్మల్ని తిట్టొచ్చు...విమర్శలు చేయొచ్చు. కాఫర్ డ్యాంకు, డయాఫ్రం వాల్ కు తేడా తెలియకుండా...ప్రాజెక్టు వద్దకెళ్లి కాఫర్ డ్యాం ఎక్కడుందో వెతుక్కునే వ్యక్తులు విమర్శలు చేస్తున్నారు. కాఫర్ డ్యాం కూడా పర్మినెంట్ కాదు...నీటి డైవర్షన్ కోసమే కాఫర్ డ్యాం నిర్మాణం మూడునాలుగేళ్ల పాటు ఉంటుంది. మొదటి శ్వేతపత్రం రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరంపైనే విడుదల చేశాం. ఇది పూర్తైతే పక్క రాష్ట్రాలకు కూడా నీరు ఇవ్వొచ్చు. తెలంగాణకు కూడా సాగర్ కాల్వ ద్వారా నీరందించవచ్చు. రాయలసీమ బాగుండాలంటే నల్లమల అడవి గుండా టన్నెల్ ద్వారా బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీరందించవచ్చు. కానీ ఇప్పుడు ప్రాజెక్టు పరిస్థితి చూస్తే బాధ, ఆవేదన కలుగుతోంది. కాఫర్ డ్యాం ద్వారా నీరు లీక్ అవుతోంది...దాన్ని పరిష్కరించకుండా పనులు ముందుకు సాగవు. ఇక్కడి ఇంజనీర్లు రిస్క్ తీసుకోవాలన్నా భయపడే పరిస్థితికి వచ్చారు. ప్రాజెక్టులో పైకి తెలిసిన డ్యామేజీ కంటే...తెలియని డ్యామేజీ చాలా ఉంది. 2021లోనే ప్రాజెక్టు దెబ్బతిన్నప్పటికీ 2022లో పూర్తి చేస్తాం, 2023 నాటికి పూర్తి చేస్తాం అని చెప్పారు. డయాఫ్రం వాల్ కు కనీసం రెండు సీజన్ల సమయం పడుతుందని అధికారులు చెప్పినదాన్ని బట్టి తెలుస్తోంది. పోలవరం ప్రాజెక్టుకు ఈ దుస్థితి రావడానికి ప్రధాన దోషైన జగన్ ను ప్రజలు ఇంటికి పంపారు. 45.72 మీటర్ల ఎత్తుతోనే నిర్మాణం జరుగుతుంది. ఎర్త్ కమ్ రాక్ ఫిల్ కూడా అదే ఎత్తులో ఉంటుంది.

## ఓట్ల కోసం నిర్వాసితులను కూడా మోసం చేశారు

"నిర్వాసితుల సమస్యలను చూస్తే బాధేస్తోంది. వర్షాల సమయంలో నీళ్లలో ఇబ్బందులు పడుతున్నారు. అక్కడి నుండి వెళ్లిపోతే పరిహారం రాదేమోనని భయపడుతున్నారు. పోలవరం ప్రాజెక్టును తలచుకుంటేనే బాధేస్తోంది. అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నా...మనమంతా కలిసి పని చేసి సంక్షోభం నుండి ప్రజల్ని, రాష్ట్రాన్ని బయటకు తీసుకురావాలి. పోలవరం ప్రాజెక్టు పట్ల గత ప్రభుత్వం చేసిన దుర్మార్గంతో ఒడిశా, చత్తీస్ గడ్ కూడా కేసులు వేసింది. ప్రాజెక్టును ఆషామాషీగా తీసుకోకూడదు...తేడాలు జరిగితే ప్రమాదం ఏర్పడుతుంది..కానీ గత ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరించింది. గతంలో కేంద్రం అనుమతితో ట్రాన్స్ ట్రాయ్ తో చేసుకున్న ధరల ఒప్పందం ప్రకారమే నవయుగకు పనులు అప్పగించాం...కానీ వైసీపీ ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ పిలిచింది. నేను రివర్స్ టెండరింగ్ నిర్ణయం తీసుకున్నాను...అమలు చేయండి అని మాట్లాడారు. నేను కట్టానన్న అక్కసుతోనే పట్టిసీమను పక్కనబెట్టారు. ప్రజా చైతన్యమే అన్నింటికీ పరిష్కారం అవుతుంది. ప్రజల్లో చైతన్యం లేకపోతే ఏం చేసినా చెల్లుబాటు అవుతుందని పాలకులు తప్పులు ఎక్కువ చేస్తారు. రాజకీయాల్లో ఉండటానికి అర్హత లేని వ్యక్తి జగన్. జగన్ లాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండకూడదనే ప్రజలు కూటమికి ఘనవిజయాన్ని ఇచ్చారు. పరదాలు కట్టుకునే ముఖ్యమంత్రికి 936 మంది భద్రతా సిబ్బంది అవసరమా.? నేను బయటకు వెళ్లినా అలవాటులో పోలీసు అధికారులు పరదాలు కడుతున్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగేలా ట్రాఫిక్ కూడా ఎక్కువ సేపు ఆపొద్దని అధికారులను ఆదేశించాను." అని సీఎం చంద్రబాబు అన్నారు.

VISIT US @
RAJADHANIVARTALU.COM
9440662699

## సింపుల్ గవర్నమెంట్...ఎఫెక్టివ్ గవర్నెన్స్ నా విధానం

**అధికారులు ఫిజికల్...వర్చ్యువల్ పని విధానాలకు సిద్ధపడాలి**

**కుప్పం అభివృద్ధికి సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి**

**కుప్పంలో రౌడీయిజం, హింసం, గంజాయి, అక్రమాలు కనిపించకూడదు**

**రాజకీయ ప్రోద్బలంతో పెట్టిన తప్పుడు రౌడీ షీట్లు ఎత్తేవేయండి**

**రాష్ట్రంలో పేదరిక నిర్మూళనకు కుప్పం నుండే శ్రీకారం : సీఎం చంద్రబాబు నాయుడు**

**రానున్న రోజుల్లో కుప్పంలో అమలు చేయబోయే ప్రణాళికపై అధికారులు సీఎం చంద్రబాబు** దిశానిర్దేశం

కుప్పం :- పేదరిక నిర్మూళనకు కుప్పం నియోజకవర్గం నుండే శ్రీకారం చుట్టబోతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పేదరికం లేని సమాజం కోసం వేసే తొలి అడుగు కుప్పం నుంచే మొదలుపెట్టనున్నట్లు తెలిపారు. పేదరికం లేని గ్రామం...పేదరికం లేని మండలం... పేదరికం లేని నియోజకవర్గంగా ముందు కుప్పాన్ని తయారు చేస్తాం అన్నారు. దీని కోసం ఒక ప్రణాళికతో అధికారులు పనిచేయాలన్నారు. సింపుల్ గవర్నమెంట్...ఎఫెక్టివ్ గవర్నెన్స్ తన విధామని అధికారులకు తెలియజేశారు. గత అడ్మినిస్ట్రేషన్ కు...ఇప్పటికీ చాలా వ్యత్యాసం ఉంబోతుంది అని సిఎం అన్నారు. అధికారులు ఫిజికల్...వర్చ్యువల్ పని విధానాలకు సిద్ధపడాలి అని అన్నారు. బలవంతపు జనసమీకరణతో పెద్ద పెద్దమీటింగ్ లు, భారీ కాన్వాయ్ లతో సైరన్ల మోతతో హంగామాలు తమ ప్రభుత్వంలో ఉండవని చెప్పారు. సాయంత్రం 6 గంటల తర్వాత సమావేశాలు వద్దని మంత్రులకు కూడా ఇప్పటికే చెప్పాను అన్నారు. అధికారుల కూడా ఫాస్ట్ గా రియాక్ట్ అవ్వాలి...ఎఫెక్టివ్ గా కార్యక్రమాలు ఉండాలి అని సిఎం సూచించారు. కుప్పం అతిధి గృహంలో చిత్తూరు జిల్లా, నియోజకవర్గ అధికారులతో బుధవారం సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. రానున్న రోజుల్లో అమలు చేయబోయే ప్రణాళికపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కుప్పం సమగ్ర అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. తన ప్రాధాన్యం, ఆలోచనలు, నిర్ణయాలకు అనుగుణంగా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. సమీక్షంలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..."కుప్పంలో రౌడీయిజం, హింస, గంజాయి, అక్రమాలు ఎట్టి పరిస్థితుల్లో కనిపించకూడదు. రాజకీయ ప్రోద్బలంతో పెట్టిన తప్పుడు రౌడీ షీట్లు ఎత్తి వేయండి...రౌడీయిజం చేసేవారి పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించాలి. గత 5 ఏళ్లు అధికారులు మనసు చంపుకుని పనిచేశారు. వైసీపీ నేతల పైశాచిక ఆనందానికి కొందరు అధికారులు సహకరించారు. నా సొంత నియోజకవర్గానికి నేను రాలేని, మాట్లాడలేని పరిస్థితిని గత ఐదేళ్లలో కల్పించారు. నా పైనా హత్యాయత్నం కేసు పెట్టారు. 2019 వరకు నాపై ఒక్క కేసు కూడా లేదు...కానీ గత 5 ఏళ్లలో అక్రమ కేసులు అనేకం పెట్టారు. ప్రభుత్వ వ్యవస్థలు నాశనం అవ్వడంపై నేను చాలా బాధపడ్డాను. కుప్పంలో మళ్లీ ప్రశాంతమైన వాతావరణం రావాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రణాళికలు సిద్ధం చేయండి...మార్పు కనిపించాలి

"నియోజకవర్గంలో కొన్ని సమస్యలు సవాళ్లు విసురుతున్నాయి. తాగునీటి సమస్యను పరిష్కరించాలి. ఎన్టీఆర్ సుజల ప్రవంతి ద్వారా ఇంటింటికీ తాగునీరివ్వడంతో పాటు, హంద్రీనీవా కాల్వ పనులు పూర్తికి ప్రణాళిక సిద్ధం చేయండి. వ్యవసాయంలో మెరుగైన విధానాలు తీసుకురావాలి. డైరీ, మిల్క్, సిల్క్, హనీ ఉత్పత్తులకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. కుప్పానికి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు తెస్తాం. ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థల ద్వారా కుప్పాన్ని ఎడ్యుకేషన్ హబ్ చేస్తాం అని అన్నారు. యువతలో నైపుణ్యాన్ని లెక్కించేందుకు, అవకాశాలు కల్పించేందుకు, వారిలో నైపుణ్యం పెంచేందుకు ప్రత్యేక ప్రాణాలిక అమలు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. రైతులకు సబ్సిడీలు అందించడం పై దృష్టి పెట్టాలని అధికారులకు సిఎం సూచించారు. ప్రతి డిపార్ట్మెంట్ నుంచి పక్కా ప్రణాళికతో రావాలని.....నెలల వ్యవధిలోనే కుప్పంలో మార్పు చూపించాలి అని అధికారులకు, సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు.

### అభిమానులకు అభివాదం చేస్తూ తిరుగు ప్రయాణమైన రాష్ట్ర ముఖ్యమంత్రి

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి సాదర వీడ్కోలు

ఈనెల 25, 26వ తేదీ లలో చిత్తూరు జిల్లా కుప్పం రెండు రోజుల పర్యటనకు విచ్చేసిన గౌ. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనను ముగించుకొని బుధవారం సాయంత్రం 4.30 గం.లకు పీఎఎస్ మెడికల్ కళాశాలలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ నుండి బెంగళూరుకు బయలుదేరి వెళ్లారు..

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, అనంతపురం రేంజ్ డీఐజీ షిమోషి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,జిల్లా ఎస్పీ మణి కంఠ చందోలు,ఎం ఎల్ సి కంచర్ల శ్రీ కాంత్, చంద్రగిరి,పూతలపట్టు, నగరి,మదనపల్లి ఎం ఎల్ ఎ లు పులివర్తి నాని,మురళీ మోహన్, భాను ప్రకాష్ , షాజహాన్ భాష.. జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు,కుప్పం ఆర్డీఓ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీలు దొరబాబు, గౌనివారి శ్రీనివాసులు, నాయకులు చల్లా బాబు, మునిరత్నం, డా.సురేష్, ప్రజా ప్రతినిధులు అధికారులు సాదర వీడ్కోలు పలికారు..

### చిన్నారి కి "చరణి"గా నామకరణం చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు

వివరాలలోకి వెళితే...

శాంతిపురం మండలం నకు చెందిన సుధాకర్, ప్రియ దంపతుల రెండవ కుమార్తె చిన్నారి కి చరణి గా నామకరణం చేసిన గౌ. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు..

గౌ.రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్తూరు జిల్లా.. కుప్పం లో రెండవ రోజు పర్యటనలో భాగంగా బుధవారం ఆర్%డ%బి అతిథి గృహంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు ముఖ్యమంత్రి గారిని కలవడం జరిగింది...

ఈ కార్యక్రమంలో భాగంగా శాంతిపురం మండలం నకు చెందిన సుధాకర్, ప్రియ దంపతుల రెండవ కుమార్తె చిన్నారి కి నామకరణం చేయవలసిందిగా కోరగా... ముద్దులొలికే చిన్నారిని తీసుకొని "చరణి" గా నామకరణం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు

ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు

## ఎయిమ్స్ సమస్యలను సిఎంకు వివరించిన డైరెక్టర్ డా.మధబానందకర్



- సిఎం చంద్రబాబు నాయుడుతో మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టర్ భేటీ
- ఎయిమ్స్ సమస్యలను సిఎంకు వివరించిన డైరెక్టర్ డా.మధబానందకర్
- సాధ్యమైనంత త్వరలో సమస్యలు పరిష్కారం చేస్తామని ముఖ్యమంత్రి హామీ

అమరావతి: మంగళగిరి ఎయిమ్స్ ను దేశంలో టాప్-3 స్థానంలో ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో రూ.1,618 కోట్ల కేంద్ర నిధులతో ఎయిమ్స్ ఏర్పాటు అయ్యింది. ఎయిమ్స్ నిర్మాణానికి అవసరమైన భూములు, అనుమతులు ఇచ్చి నాటి తెలుగుదేశం ప్రభుత్వం వేగంగా పనులు పూర్తి చేసింది. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తరవాత ఈ ప్రతిష్టాత్మక సంస్థను సమస్యలు చుట్టుముట్టాయి. రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఇవ్వాల్సిన చేయూత ఇవ్వకపోవడం, మౌళిక సదుపాయాలు కల్పించకపోవడంతో ఎయిమ్స్ సమస్యల భారిన పడింది. ఈ రోజు సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన ఎయిమ్స్ డైరెక్టర్ డా.మధబానందకర్ సంస్థ సేవలపై వివరించారు. ప్రస్తుతం తాము ఎదుర్కొంటున్న సమస్యలను సిఎం దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా తీవ్ర నీటి కొరతతో సేవలను విస్తరించలేకపోతున్నాం అని తెలిపారు.

నీటి సమస్య పరిష్కారం కోసం తలపెట్టిన పైప్ లైన్ పనులు కూడా ఆగిపోయాయని తెలిపారు. రోజుకు 7 ఎఎల్ డి నీరు అవసరం పడగా...ప్రస్తుతం ట్యాంకర్ల ద్వారా కేవలం 2 ఎంఎల్ డి నీరు మాత్రమే అందుబాటులో ఉంటుందని డైరెక్టర్ వివరించారు. అటవీ భూమిగుండా పైప్ లైన్ నిర్మాణం విషయంలో సమస్యలు ఉన్నాయని ఆయన తెలిపారు. అదే విధంగా విద్యుత్ సరఫరా విషయంలో కూడా ఉన్న సమస్యలు సిఎం దృష్టికి తెచ్చారు. 192 ఎకరాలకు గాను 182 ఎకరాలు సంస్థ కోసం ఇచ్చారని....మరో 10 ఎకరాలు ఇస్తే ఎయిమ్స్ విస్తరణ పనులు చేస్తామని సిఎంకు డైరెక్టర్ వివరించారు. ఎయిమ్స్ లో అందుతున్న సదుపాయాలపై ఒకసారి వచ్చి పరిశీలించాలని సీఎం చంద్రబాబు నాయుడుని డైరెక్టర్ ఆహ్వానించారు. ప్రతిష్టాత్మక ఎయిమ్స్ సమస్యల వలయంలో చిక్కుకుపోవడంపై సిఎం ఆవేదన వ్యక్తం చేశారు.

త్వరలో దీనిపై పూర్తి స్థాయి సమీక్ష చేసి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. 5 ఏళ్ల పాటు గత ప్రభుత్వం కనీసం నీటి సమస్య తీర్చకపోవడంపై ఆయన విస్మయం వ్యక్తం చేశారు. సాంకేతిక, ఆర్థిక సమస్యలతో ఎయిమ్స్ కు తాగునీటి సరఫరా చేసే పనులు నిలిచిపోవడం సరికాదని సీఎం అన్నారు. సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని సీఎంహామీఇచ్చారు

FOR CRDA LPS PLOTS
CALL 9440662699

rajadhanivartalu.com

### 27 న అంతర్జాతీయ ఎమ్ఎస్ఎమ్ఇ దినోత్సవ వేడుకలు

అమరావతి, జూన్ 24: అంతర్జాతీయ ఎమ్ఎస్ఎమ్ఇ దినోత్సవ వేడుకలను విజయవాడలోని హోటల్ ఫార్ఛ్యూన్ మురళీ పార్కులో ఈ నెల 27 న నిర్వహించడం జరుగుచున్నది. ఏపీ ఎమ్ఎస్ఎమ్ఇ డవలెప్మెంట్ కార్పొరేషన్ మరియు ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ స్మాల్ ఇండస్ట్రీస్ అసోషియేషన్ సంయుక్త ఆద్వర్యంలో నిర్వహించే ఈ వేడుకలకు రాష్ట్ర ఎమ్ఎస్ఎమ్ఇ, సెర్ప్, ఎన్ఆర్ఐ ఎమ్పవర్మెంట్ %డ% రిలేషన్సు శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరుకానున్నారు. ఉదయం 9.30 గంటలకు సభ్యుల నమోదు కార్యక్రమంతో ప్రారంభమై మధ్యాహ్నం 12.40 గంటలకు ముగింపు రిమార్కులతో ఈ కార్యక్రమం ముగియనున్నది.

ఈ కార్యక్రమంలో భాగంగా ఎఫ్.ఎ.పి.ఎస్.ఐ.ఎ. ప్రెసిడెంట్ వి.మురళీ కృష్ణ స్వాగతోపన్యాసం, ఏపీ ఎమ్ఎస్ఎమ్ఇడిసి సి.ఇ.ఓ. ఆదర్శ రాజీంద్రన్ RAMP పథకంపై ప్రసంగిస్తారు. రాష్ట్ర పరిశ్రమలు , వాణిజ్య శాఖ ప్రిన్సిఫల్ సెక్రటరీ ఎన్.యువరాజ్ ప్రసంగం తదుపరి రాష్ట్ర ఎమ్ఎస్ఎమ్ఇ, సెర్ప్, ఎన్ఆర్ఐ ఎమ్పవర్మెంట్ , రిలేషన్సు శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కార్యక్రమం ప్రారంభోత్సవ ప్రసంగం చేస్తారు. అనంతరం ఎం.ఓ.యు.ల మార్పిడి, మంజూరు లేఖలు / చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడబడుతుంది. తదుపరి "ఆర్థిక వ్యవస్థ యొక్క వెన్నెముఖను శక్తివంతం చేయడం : వృద్ధికి ఉత్ప్రేరకాలుగా ఎమ్ఎస్ఎమ్ఇ లు" (Empowering the Backbone of the Economy: MSMEs as Catalysts for Growth) అనే అంశంపై ప్రముఖుల ప్యానెల్ డిస్కషన్లు ఉంటాయి.

### రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పంలో రెండ్రోజుల పర్యటన

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు తన సొంత నియోజక వర్గమైన చిత్తూరు జిల్లా కుప్పంలో రెండ్రోజుల పర్యటన నిమిత్తం మంగళ వారం మధ్యాహ్నం.12.59 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్ పి ఈ ఎస్ మెడికల్ కాలేజీ హెలిప్యాడ్ కు చేరు కున్నారు.. ఈ సందర్భంగా గౌ.రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన జిల్లా అధికార యంత్రాంగం...జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,జేసీ పి.శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా శాసన సభ్యులు, పెద్దయెత్తున తరలివచ్చిన ప్రజా ప్రతినిధులు.అభిమానులు ఘన స్వాగతం పలికారు.

### ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్‌ని కలిసిన తెలుగు సినీ నిర్మాతలు

గౌరవ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులను సినీ పరిశ్రమ తరపున అభినందించడానికి అపాయింట్మెంట్ అడిగినట్టు, తమ విజ్ఞాపనకు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు సానుకూలంగా స్పందించినట్టు ప్రముఖ నిర్మాత శ్రీ అల్లు అరవింద్ తెలియచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడతానని శ్రీ పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో ఉన్న సమస్యలపై పూర్తి స్థాయిలో చర్చించలేదనీ, త్వరలోనే మరోసారి కలిసి చిత్ర పరిశ్రమ సమస్యలు, రాష్ట్రంలో సినీ రంగ విస్తరణకు ఉన్న అవకాశాలపై చర్చిస్తామని తెలిపారు. సోమవారం మధ్యాహ్నం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో తెలుగు సినీ నిర్మాతలు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారితో సమావేశమయ్యారు.




https://vitap.ac.in





**సీజనల్ వ్యాధులైన డయోరియా, డెంగ్యూ మలేరియా, ఇతర వ్యాధుల నియంత్రణ**

అమరావతి, జూన్ 28: రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్ ల కమిషనర్లతో రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహిస్తున్న పురపాలక , పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ. సీజనల్ వ్యాధులైన డయోరియా, డెంగ్యూ మలేరియా, ఇతర వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను, త్రాగునీటి సరఫరాను మెరుగు పరిచేందుకు మరియు మున్సిపల్ కార్పొరేషన్లను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సమావేశములో మంత్రి సమీక్షిస్తున్నారు.

రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, సిడిఎంఏ శ్రీధర్, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ ఆనందరావు మరియు 17 మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు ఈ సమీక్ష సమావేశం లో పాల్గొన్నారు.

# నియోజకవర్గాలు మారినా విజయం వరించింది పార్ధసారధి నే

**2024లో గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొలుసు పార్ధసారధి**

దీర్ఘకాలంగా రాజకీయాల్లో కొనసాగుతున్నారు. మూడు నియోజకవర్గాల నుంచి విజయం సాధిమచి రాజకీయ అనుభవం సముపార్జించుకున్నారు. ఒకేసారి విజయం సాధించి ముగ్గురు ముఖ్యమంత్రుల మంత్రివర్గాలలో కీలకమైన శాఖలను నిర్వహించి వున్నారు. అదే కోణంలో పయనంచి మూడు పార్టీలలో గుర్తింపు పొందిన ప్రతిభాశాలి కూడా! తండ్రి వారసత్వంగా అందివచ్చిన రాజకీయంలో కొనసాగుతున్నారు.

వీరి తండ్రి కొలుసు పెదరెడ్డయ్య అనూహ్యంగా రాజకీయాల్లో ప్రవేశించారు. మొదటి ఎన్నికల్లోనే ఇద్దరు రాజకీయ ఉద్ధండులను ఓడించారు. వీరి రాజకీయ ప్రవేశం 1983లో జరిగింది. వీరి స్వస్థలం అప్పుడు నిడుమోలు నియోజకవర్గంలో వుండేది. రాజకీయాల్లో ప్రవేశించి శాసనసభ్యునిగా విజయం సాధించడానికి అవసరమైన ఆర్థిక స్తోమతు కలిగిన వ్యక్తి పెరెడ్డయ్య. అప్పటికి రాజకీయంగా ముందున్న కాంగ్రెసు (ఐ) పార్టీ అధినాయకత్వం పెదరెడ్డయ్యకు సీటు ఇవ్వడానికి అంగీకరించింది. అయితే వారి స్వంత నియోజకవర్గం నిడుమోలు (2009 నాటికి రద్దయి, ఇప్పుడు పామర్రు నియోజకవర్గంగా కొనసాగుతోంది) యస్.సి.లకు కేటాయించబడింది. అందువల్ల అక్కడ నుంచి పోటీ చేసే బి.సి. అయిన పెదరెడ్డయ్యకు వూలు పడలేదు. అప్పటికి మంచి గుర్తింపులో వున్న ఉయ్యూరు నియోజకవర్గం నుంచి పోటీ చేయటానికి సిద్ధపడి, అధిష్ఠానాన్ని ఒప్పించి 1983లో ఉయ్యూరు నుంచి కాంగ్రెసు (ఐ) అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. ఆ విజయం వారికి అపురూపమని చెప్పవచ్చు. అప్పటి ఉయ్యూరు నియోజకవర్గం (2009 నాటికి రద్దయి, ఇప్పుడు పెనమలూరులో కొనసాగుతోంది) కమ్మ సామాజిక వర్గంకు మంచి గుర్తింపుగా వుంది. 1955లో ఉయ్యూరు నియోజకవర్గం ఏర్పడి, 1983 నాటికి ఆరు పర్యాయములు ఎన్నికలు జరిగిన ఆరుసార్లు విజయం సాధించింది కమ్మ సామాజిక వర్గం వారే! ఒక్క మాటలో చెప్పాలంటే వారు రాజకీయ ఉద్ధండులు. కాకాటని వెంకటరత్నం మూడు పర్యాయములు ఉయ్యూరు నుంచి విజయం సాధించారు. వడ్డే శోభనాద్రీశ్వరరావు ఒక పర్యాయం గెలుపొందారు. 1983 నాటికి తెలుగుదేశం పార్టీ ప్రభంజనం వీస్తోంది. కాకాని వెంకటరత్నం తనయుడు రామ్మోహనరావు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా రంగంలో వున్నారు. 1978లో జనతా పార్టీ అభ్యర్థిగా విజయం సాధించిన వడ్డే శోభనాద్రీశ్వరరావు లోక్‌దళ్ పార్టీ అభ్యర్థిగా రంగంలో నిలిచారు. అంయటి గుర్తింపు పొందిన కమ్మ సామాజిక వర్గం నాయకుల మధ్య పెదరెడ్డయ్య కాంగ్రెసు ఐ అభ్యర్థిగా నిలిచారు. అయినా వారిద్దరినీ ఓడించారు పెదరెడ్డయ్య. వారికి 1983లో వచ్చిన మెజారిటీ 3,092 ట్లు మాత్రమే! ఆ తర్వాత కాంగ్రెసు పార్టీలు విలీనం కావటం పెదరెడ్డయ్య బయటకు వచ్చేయటం జరిగింది. అయినా రాజకీయాలను వదలలేదు. తెలుగుదేశం పార్టీలో చేరారు. 1999లో మచిలీపట్నం పార్లమెంటు స్థానం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. మచిలీపట్నం నుంచి మొదటిసారి విజయం సాధించిన టి.డి.పి. అభ్యర్థిగా చరిత్ర నెలకొల్పారు. 1984లో వడ్డి రంగారావు, 1989లో బొప్పన గంగాధర చౌదరి టి.డి.పి. అభ్యర్థులుగా మచిలీపట్నం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 1991లో పెదరెడ్డయ్య ఓడించిన కాంగ్రెసు అభ్యర్థి ఆషామాషీ




నాయకుడు కాదు. 1984, 1989ల్లో తెలుగుదేశం అభ్యర్థులను ఓడించిన కావూరి సాంబశివరావే 1998లో తిరిగి కాంగ్రెసు అభ్యర్థిగా మచిలీపట్నం నుంచి గెలుపొందారు.

పార్థసారధి తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ రాజకీయాలను వంటబట్టించుకున్నారు. 2001 ఎన్నికల రంగంలోకి కాలుమోపారు. తండ్రి రాజకీయ లబ్ధి ప్రసాదించిన ఉయ్యూరు నియోజకవర్గంనే ఎంచుకున్నారు. అప్పటికి పెదరెడ్డయ్య తిరిగి కాంగ్రెసులో చేరారు. తండ్రి సూచనల మేరకు పార్థసారధి ఉయ్యూరు నుంచి 2001 ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థిగా పోటీకి నిలిచారు. 1999లో అన్నే బాబూరావు టి.డి.పి. అభ్యర్థిగా విజయం సాధించి అకాల మరణం చెందటంతో 2001లో ఉపఎన్నిక అనివార్యమైంది. ఆ ఎన్నికలో అన్నే బాబూరావు సతీమణి విజయలక్ష్మి టి.డి.పి. అభ్యర్థిగా రంగంలో నిలిచారు. బాబూరావు అకాల మరణం సానుభూతి పార్థసార్ధిని ఓడించింది. మొదటి ప్రయోగం అపజయం అందించింది. 2004లో మళ్ళీ ఉయ్యూరు నుంచే కాంగ్రెసు అభ్యర్థిగా నిలిచి టి.డి.పి. అభ్యర్థిని ఓడించారు. 2009 నాటికి ఉయ్యూరు నియోజకవర్గం రద్దవటం, పెనమలూరు నియోజకవర్గంగా మార్పు చెందటం జరిగింది. 2009లో పెనమలూరు నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా నిలిచారు, గెలిచారు. 2004లో ఉయ్యూరులో, 2009లో పెనమలూరులో ఓడించిన తెలుగుదేశం అభ్యర్థి చలసాని వెంకటేశ్వరరావు (పంజ). 2009లో కేవలం 177 ఓట్లతో పార్థసారధి విజయం సాధించారు. 2009లో పార్థసారధికి మంత్రిపదవి దక్కకపోవటం వెనక ఆ పార్టీ సీనియర్ నాయకులకు డా ॥ వైయస్. రాజశేఖరరెడ్డి మంత్రి పదవులు ఇవ్వవలసి వచ్చింది. అవనిగడ్డ నుంచి మండలి బుద్ధప్రసాద్, తిరువూరు నుంచి కోనేరు రంగారావులు గెలుపొందగా, 2004 నాటి మంత్రివర్గంలో చేర్చుకున్నారు. 2009లో మాత్రం కొలుసు పార్థసారధికి మాత్రమే కృష్ణాజిల్లా నుంచి మంత్రిమండలిలో స్థానం దక్కటం విశేషం. పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, మత్స్య పరిశ్రమ, విశ్వవిద్యాలయాల శాఖలకు పార్థసారధి మంత్రిగా కొనసాగారు. ఏడాది గడవక ముందే ముఖ్యమంత్రి డా ॥ వైయస్. రాజశేఖరరెడ్డి మృత్యువాత పడటం, కొణిజేటి రోశయ్య ముఖ్యమంత్రి కావటం చకచకా జరిగిపోయాయి. రోశయ్య మంత్రివర్గంలో కూడా పార్థసారధి అవే శాఖలు నిర్వహించారు. 2010లో నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన మంత్రివర్గంలో పార్థసారధి శాఖలు మారాయి. మాధ్యమిక, ఇంటర్‌మీడియెట్ విద్యాశాఖల మంత్రిగా కొనసాగారు. ఐదేళ్ళ వ్యవధిలో మూడు మంత్రివర్గాలలో పనిచేసిన ఘనుడిగా పార్థసారధి గుర్తింపు పొందారు.

2014 నాటికి వైసిపి వైపు నడిచారు. మచిలీపట్నం నుంచి వైసిపి అభ్యర్థిగా పార్లమెంటుకు పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2019 నాటికి పెనమలూరు విచ్చేశారు. 2019లో పెనమలూరు నుంచి వై.సి.పి. అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. ఆ విజయం వారికి సత్ఫలితాలను అందించలేదని వారి అనుయాయులు చెపుతారు. 2019లో ఏర్పాటు చేసిన మంత్రివర్గంలో కానీ, ఆ తర్వాత ఏర్పాటు చేసిన రెండవ మంత్రివర్గంలో కానీ పార్థసారధి లేకుండానే వైయస్. జగన్మోహనరెడ్డి మంత్రివర్గం రూపకల్పన చేశారు. మూడు పర్యాయములు గెలిచిన తనకు మంత్రి పదవి ఇవ్వకపోవటంతో 2021లోనే మనస్థాపం చెందారు పార్థసారధి. పైగా 2024 ఎన్నికలకు ముందు పెనమలూరు నియోజకవర్గం వై.సి.పి. ఇన్‌ఛార్జ్‌గా జోగి రమేష్‌ని నియమించటంతో పార్టీని వీడాలనే నిర్ణయానికి వచ్చేశారు. 2019లో తనతో పోటీ పడి ఓటమి పాలైన టి.డి.పి. అభ్యర్థి బోడె ప్రసాద్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్, విజయవాడ వై.సి.పి. అధ్యక్షులు బొప్పన భవన్ కుమార్ లాంటి వారితో సంప్రదింపులు జరిపారు. కేశినేని శివనాథ్ (చిన్ని), గద్దె రామ్మోహన్, యార్లగడ్డ వెంకట్రావు, కొల్లు రవీంద్ర లాంటి టి.డి.పి. నాయకులను వెంటబెట్టుకొని వెళ్ళి నారా లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు పార్థసారధి.ఈ నాయకులంతా వెళ్ళేసరికి నారా చంద్రబాబునాయుడు ఇంటి వద్ద లేకపోవటంతో లోకేష్‌తో పసుపు కండువా కప్పించుకొని వచ్చారు. పార్థసారధి పెనమలూరు టికెట్ ఆశించి టి.డి.పి.లో చేరలేదన్నది నిర్వివాదాంశం. ఎక్కడి నుంచైనా పోటీ చేయటానికి సిద్ధపడ్డారు. టి.డి.పి. అధిష్ఠానం నూజివిడు అభ్యర్థిగా పార్థసారధిని ఎంపిక చేసింది. వెనుకా ముందులాడకుండా "సై" అన్నారు. 1983లో తెలుగుదేశం పార్టీ రంగంలోకి దిగాక అక్కడి నుంచి తెలుగుదేశం అభ్యర్థులు సాధించిన విజయాలు చాలా తక్కువ. 1985, 1999ల్లో కోటగిరి హనుమంతరావు, 2009లో చిన్నం రామకోటయ్యలు మాత్రమే నూజివీడు నుంచి టి.డి.పి. అభ్యర్థులుగా గెలుపొందారు. మేకా ఇంటి పేరు గల జమీందారుల కంచుకోట నూజివీడి. 1952, 1955, 1962, 1967, 1972ల్లో మేకా రంగయ్య అప్పారావు కాంగ్రెసు అభ్యర్థిగా విజయం సాధించారు. మూడు పర్యాయములు రాష్ట్రమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2004 నాటికి మేకా ప్రతాప అప్పారావు ఎన్నికల రంగంలోకి దిగి 2004లో కాంగ్రెసు అభ్యర్థిగా, 2014, 2019ల్లో వై.సి.పి. అభ్యర్థిగా విజయం సాధిమచారు. జమీందారి వంశజులకు నిలయమైన నూజివీడు నుంచి పోటీ చేయటానికి పార్థసారధి వెనకడుగు వేయలేదు. "ధైర్యమే విజయంకు మూలం" అన్న విధంగా ముందడుగు వేసి వై.సి.పి. అభ్యర్థిని ఓడించారు. వారికి మంత్రిపదవి దక్కటానికి "నూజివీడు" మాత్రమే కారణమని వారి అనుయాయులు అభిప్రాయపడుతున్నారు.

దాసరి ఆళ్వారస్వామి
అనుభవ పాత్రికేయులు
చరవాణి: 93938 18199

rajadhanivartalu.com
9440662699

# భారంగా సాగు

**గడిచిన ఐదేళ్లూ ఈ పాటికే ఖాతాల్లోకి..**

**పెట్టుబడి ఖర్చుల కోసం అన్నదాత అగచాట్లు..**

**ప్రతీ రైతుకు రూ.20 వేల పెట్టుబడి సాయం అంటూ సూపర్‌సిక్స్‌లో కూటమి హామీ**

**పగ్గాలు చేపట్టిన తర్వాత ఆ ఊసెత్తని ప్రభుత్వ పెద్దలు.. అప్పుల కోసం ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల చుట్టూ అన్నదాతల ప్రదక్షిణలు**

**ఐదేళ్ల పాటు పెట్టుబడి సాయం సమయానికి అందించిన వైయస్ జగన్ ప్రభుత్వం**



అమరావతి: ఖరీఫ్ ఊపందుకుంటున్న వేళ పెట్టుబడి ఖర్చుల కోసం చేతిలో చిల్లిగవ్వలేక అన్నదాతలు అగచాట్లు పడుతున్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ అప్పుల కోసం ముప్పుతిప్పలు పడుతున్నారు. గత ఐదేళ్లుగా ఏటా మూడు విడతల్లో పెట్టుబడి సాయం చేతికందగా ఈసారి వ్యవసాయ పనులు మొదలైనా దిక్కులు చూడాల్సి వస్తోందని వాపోతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే ఆర్బీకేలలో విత్తనాలు, ఎరువులు నిల్వ చేయడంతోపాటు కొన్ని సందర్భాల్లో పీఎం కిసాన్ కంటే ముందుగానే తొలి విడత పెట్టుబడి సాయం చేతికందిన వైనాన్ని గుర్తు చేసుకుంటున్నారు.

ఈ డబ్బులు రైతులు దుక్కి దున్ని భూమిని సిద్ధం చేసుకోవడం, సబ్సిడీ పచ్చి రొట్ట విత్తనాలు వేసుకోవడం, నారుమళ్లు పోసు కోవడం, నాట్లు వేయడం లాంటి అవసరాలకు ఉపయోగపడేవి. గతంలో వైయస్ఆర్ రైతు భరోసా ద్వారా ఏటా మూడు విడతల్లో అందించిన సాయం సన్న, చిన్నకారులకు ఎంతగానో ఉపయోగపడేది. రాష్ట్రంలో అర హెక్టార్ (1.25 ఎకరాలు) లోపు విస్తీర్ణం కలిగిన రైతులు 50 శాతం మంది ఉండగా హెక్టార్ (2.50 ఎకరాలు) లోపు విస్తీర్ణమున్న రైతులు 70 శాతం మంది ఉన్నారు.

అర హెక్టార్ లోపు సాగుభూమి ఉన్న రైతులు వేసే పంటలకు అయ్యే పెట్టుబడిలో 80 శాతం ఖర్చు రైతు భరోసా రూపంలో అందడంతో వారికి ఎంతో ఊరటగా ఉండేది. తాము అధికారంలోకి వస్తే ప్రతీ రైతుకు రూ.20 వేల చొప్పున పెట్టుబడి సాయాన్ని అందిస్తామని సూపర్ సిక్స్‌లో టీడీపీ %-% జనసేన కూటమి నేతలు హామీ ఇచ్చారు. అధికారంలోకి రాగానే అమలు చేస్తామని ప్రకటించారు. ఒకపక్క వ్యవసాయ పనులు జోరందుకున్నా ప్రభుత్వ పెద్దలెవరూ ఇంతవరకూ ఆ ఊసెత్తక పోవడం పట్ల రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పేరు మార్చేందుకే ఉత్సాహం..**

ఇచ్చిన హామీ కంటే మిన్నగా వైయస్ఆర్ రైతు భరోసా పీఎం కిసాన్ ద్వారా ఏటా రూ.13,500 చొప్పున ఐదేళ్లలో రూ.67,500 చొప్పున పెట్టుబడి సాయాన్ని అందించి వైఎస్ జగన్ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచింది. ప్రతీ రైతు కుటుంబానికి ఏటా మే/ జూన్‌లో రూ.7500, అక్టోబర్‌లో రూ.4 వేలు, జనవరిలో 2 వేలు చొప్పున క్రమం తప్పకుండా జమ చేశారు. ఏటా సగటున 51.50 లక్షల మందికి ఐదేళ్లలో వైఎస్సార్ రైతు భరోసా%-% పీఎం కిసాన్ కింద రూ.34,288.17 కోట్లు జమ చేసి రైతులకు అండగా నిలిచారు.

భూ యజమానులతో పాటు అటవీ, దేవదాయ భూసాగుదారులకే కాకుండా సెంటు భూమి లేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కౌలుదారులకు ఐదేళ్లూ వైఎస్ జగన్ ప్రభుత్వమే సొంతంగా పెట్టుబడి సాయం అందించి అండగా నిలిచింది. పీఎం కిసాన్ కింద 2024%-%25 సీజన్ తొలి విడత సాయాన్ని మాట ప్రకారం కేంద్రం ఇటీవలే జమ చేసింది. సీఎం చంద్రబాబు కూడా అదే మాదిరిగా రైతన్నలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రూ.20 చొప్పున పెట్టుబడి సాయాన్ని కేంద్ర సాయంతో సంబంధం లేకుండా ఇవ్వాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు. వైఎస్సార్ రైతు భరోసా పేరును అన్నదాత సుఖీభవగా మార్చటంలో చూపిన ఉత్సాహాన్ని సాయం అందించడంలోనూ ప్రదర్శించాలని కోరుతున్నారు.

**పెట్టుబడి కోసం అగచాట్లు..**

గత ఐదేళ్లు పెట్టుబడి సాయం సకాలంలో అందింది. దీంతో అదునులో విత్తనాలు కొనుగోలు చేసేవాళ్లం. ఈ ఏడాది కూటమి ప్రభుత్వం పెట్టుబడి సాయం ఎప్పుడు ఇస్తుందో చెప్పడం లేదు. కేంద్రం నుంచి పీఎం కిసాన్ సాయం అందింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మాత్రం ఇంతవరకు విడుదల కాకపోవడంతో పెట్టుబడి కోసం అగచాట్లు తప్పడం లేదు. వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది.

–కారసాని శివారెడ్డి. సూరేపల్లి, బాపట్ల జిల్లా

**సాగు ఖర్చుల కోసం ఇబ్బందులు..**

గత ప్రభుత్వం ఏటా క్రమం తప్పకుండా అందజేసిన వైయస్ఆర్ రైతు భరోసా సాయం రైతులకు కొండంత అండగా నిలిచేది. ఏటా మూడు విడతలుగా రైతుల ఖాతాలో నేరుగా జమ చేసి భరోసా కల్పించేది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం పెట్టుబడి సాయం డబ్బులు ఇవ్వకపోవడంతో సాగు ఖర్చుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

– చింతల రాజు, బురదకోట, ప్రత్తిపాడు రూరల్, కాకినాడ జిల్లా

– ప్రభాకర్, రైతు, తిరుపతి రూరల్ మండలం

**వ్యవసాయం ఇక కష్టమే**

జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జూన్ నెలలో రైతు భరోసా సాయం ఖాతాలో పడేది. ఇప్పుడు ప్రభుత్వం మారడం వల్ల రైతుల గురించి ఆలోచన చేసే విధంగా కనిపించడం లేదు. పరిస్థితి ఇలాగే ఉంటే రైతులు వ్యవసాయం చేయడం కష్టమే,

– ఆకుల నారాయణ రైతు వంగర

**సాయం చేయాలి...**

మాలాంటి పేద రైతులకు గత ప్రభుత్వం అందించిన రైతు భరోసా సాయం ఎంతో ఉపయోగపడేది. ప్రస్తుతం వ్యవసాయ పనులు, సేద్యం ప్రారంభమైనా కొత్త ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహకాలు అందకపోవడం విచారకరం. రైతుల పట్ల ప్రభుత్వాలు సానుకూల దృక్పథంతో ఆలోచించి సాయం చేయాలి.

– వెన్నపూస కృష్ణారెడ్డి, ఖాన్‌సాహెబ్‌పేట, మర్రిపాడు మండలం

**ఇటు శాఖల సమీక్షలు చేస్తూ.... అటు ప్రజల సమస్యలు తెలుసుకుంటూ...**

- అధికారులతో శాఖలవారీగా సమీక్షలు
- ప్రజల నుంచి స్వయంగా వినతుల స్వీకరణ
- శుక్రవారం బిజీబిజీగా ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్

**రాజధాని వార్తలు, మంగళగిరి:**
ఒక వైపు తనకు సంబంధించిన శాఖలపై సమీక్షలతో బిజీబిజీగా ఉంటూనే... మరోవైపు ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రాధాన్యత ఇస్తున్నారు. శుక్రవారం మంగళగిరి కేంద్ర కార్యాలయానికి సమస్యలతో ప్రజలు పోటెత్తడంతో స్వయంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారే రంగంలోకి దిగారు. జనసేన పార్టీ కార్యాలయానికి వినతులు తీసుకొని వచ్చిన బాధితులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడి వారి నుంచి వినతులు స్వీకరించారు. పరిష్కారానికి తగు హామీలను ఇచ్చారు. బాధితులు చెప్పిన కొన్ని సమస్యలు ఇవి...

ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీ నుంచి 1143 ఉపాధ్యాయ పోస్టులను మినహాయించాలని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది కోరారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఔట్ సోర్సింగ్ విధానంలో తాము బోధనలో ఉన్నామని తెలిపారు. 2022 పీఆర్సీ ప్రకారం వేతనాలు వచ్చేలా చూడాలని, ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయ వ్యవస్థకు కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ అని పేరు మార్చాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీలోనే డ్రాయింగ్, క్రాఫ్ట్, మ్యూజిక్ ఉపాధ్యాయుల నియామకం కూడా చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ నిరుద్యోగ ఉపాధ్యాయుల సంఘం కోరింది. 1986 నుంచి ఈ పోస్టులు భర్తీ చేయడం లేదని విన్నవించింది.

ప్రమాదవశాత్తు ఇళ్లు కాలిపోవడం వల్ల తన కుమార్తె సర్టిఫికెట్లతో పాటు ఆమె చదువుకోసం దాచిపెట్టిన డబ్బులు కాలిపోయాయని ముమ్మిడి మహేశ్వరి అనే మహిళ కన్నీరు పెట్టుకున్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
# 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞాననందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎల్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699


# ఇటు శాఖల సమీక్షలు చేస్తూ... అటు ప్రజల సమస్యలు తెలుసుకుంటూ...





- **అధికారులతో శాఖలవారీగా సమీక్షలు**
- **ప్రజల నుంచి స్వయంగా వినతుల స్వీకరణ**
- **శుక్రవారం బిజీబిజీగా ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్**

**రాజధాని వార్తలు, అమరావతి:** ఒక వైపు తనకు సంబంధించిన శాఖలపై సమీక్షలతో బిజీబిజీగా ఉంటూనే... మరోవైపు ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రాధాన్యత ఇస్తున్నారు. శుక్రవారం మంగళగిరి కేంద్ర కార్యాలయానికి సమస్యలతో ప్రజలు పోటెత్తడంతో స్వయంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారే రంగంలోకి దిగారు. జనసేన పార్టీ కార్యాలయానికి వినతులు తీసుకొని వచ్చిన బాధితులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడి వారి నుంచి వినతులు స్వీకరించారు. పరిష్కారానికి తగు హామీలను ఇచ్చారు. బాధితులు చెప్పిన కొన్ని సమస్యలు ఇవి...

- ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీ నుంచి 1143 ఉపాధ్యాయ పోస్టులను మినహాయించాలని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది కోరారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఔట్ సోర్సింగ్ విధానంలో తాము బోధనలో ఉన్నామని తెలిపారు. 2022 పీఆర్సీ ప్రకారం వేతనాలు వచ్చేలా చూడాలని, ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయ వ్యవస్థకు కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ అని పేరు మార్చాలని విజ్ఞప్తి చేశారు.

- ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీలోనే డ్రాయింగ్, క్రాఫ్ట్, మ్యూజిక్ ఉపాధ్యాయుల నియామకం కూడా చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ నిరుద్యోగ ఉపాధ్యాయుల సంఘం కోరింది. 1986 నుంచి ఈ పోస్టులు భర్తీ చేయడం లేదని విన్నవించింది.

- ప్రమాదవశాత్తు ఇళ్లు



కాలిపోవడంవల్ల తన కుమార్తె సర్టిఫికెట్లతో పాటు ఆమె చదువుకోసం దాచిపెట్టిన డబ్బులు కాలిపోయాయని ముమ్మిడి మహేశ్వరి అనే మహిళ కన్నీరు పెట్టుకున్నారు. తమ కుమార్తెను చదువులకి సాయం అందించాలని కోరారు.

పలువురు దివ్యాంగులు తమ సమస్యలను చెప్పుకునేందుకు పార్టీ కార్యాలయానికి తరలివచ్చారు. వారందరి దగ్గర నుంచి శ్రీ పవన్ కళ్యాణ్ గారు వినతులు స్వీకరించారు. సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు

rajadhanivartalu.com

9440662699

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2019/77985, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan